# ENGLISH
## Grammar & Usage



# The power of English -105

ఎం.రత్నకుమార్

Idioms and phrasel verbs ను వాడటం ద్వారా you can impress corporate and well educated people. Any international figure can use these idioms. వివిధ రకాలైన mythologies నుండి కూడా కొన్ని Idioms English language లోకి ప్రవేశించాయి.

Ex: Draw a line అంటే fix a limit ఇది రామాయణంలో వున్న లక్ష్మణరేఖ నుండి తీసుకోవడం జరిగింది.

Achilles' heel అంటే string గా కనిపిస్తున్నా ఎక్కడో weakpoint వుండటం. ఇది greek mythology నుండి English లోకి ప్రవేశించింది.

sodomites, philistine, Jezebel kiss, Judas kiss ఇటువంటివి Holy bile నుండి Language లోకి ప్రవేశించాయి.

Midas touch (పట్టిందల్లా బంగారమే) ఇది కూడా ఒక Greek story నుండి English లోకి వెళ్ళింది.

Herculean task అంటే very difficult task French leave అంటే చెప్పాపెట్టకుండా సెలవు తీసుకోవడం, Dutch courage అంటే Alchohal త్రాగడం వల్ల వచ్చే ధైర్యం ఇట్లాంటివి కొన్ని usage లోకి వచ్చాయి.

Ruthless అంటే నిర్దాక్షిణ్యంగా, దయలేకుండా అని అర్థం. Ruthless లో Ruth అనేది ఓ young girl name Hebrew novel లో Ruth అనే అమ్మాయివుండేది.

ఆమె చాలా దయ, జాలి చూపించడంలో పేరు తెచ్చుకొంది.

ruth కు less ను add చెయ్యడం ద్వారా ఇక్కడ opposite meaning రావడం జరిగింది.

మరీ slang words (third level English) వాడకుండా వుంటే మంచిది.

24. English movies ను చూడటం ద్వారా English నేర్చుకోవచ్చా?

నేర్చుకోవచ్చు కాదు కొన్ని విషయాలు తెల్సుకోవచ్చు.

It depends the movie. కొన్ని Banners లో వచ్చే movies లోని dialogues చాలా slang తో కూడినవై వుంటాయి. కాబట్టి ఏది standard ఏది non-standard అనేది తెల్సుకుని మీరు మాట్లాడాలి. As it is గా మీరు follow అవ్వాలని try చేస్తే కొన్ని చోట్ల భంగపాటు తప్పదు.

After collecting the information from the movies better to cheek or verify

25. abroad and home ఇలాంటి పదాల ముందు To అనే preposition ను ఎందుకు ఉపయోగించకూడదు.

ఎందుకు అంటే abroad అంటేనే in a foreign country or to a foreign country మరి అలాంటపుడు to ను ఉపయోగించడం unnecessary అవుతుంది. home అంటే జాతికపరమైనది కాదు. అదొక sentiment or feeling కాబట్టి to అవసరం లేదు. అదే house అని చెప్పినపుడు ఇది place or a building ను సూచిస్తుంది. కాబట్టి to ను అక్కడ వాడుకోవచ్చు.

26. Voice and Accent ను గురించి తెలుపగలరు?

Voice అనేది it depends your speech organs. accent అంటే యాస. ఒక్కొక్కరిది ఒక్కో శైలి. 40 రకాలైన Accents ను వున్నాయనా చెబుతుంటారు.

Even South England English కు North England English తేడా కనిపిస్తుంది.

ఏది correct అనే దానికి ఎవరూ జవాబు చెప్పలేరు. కొన్ని cold countries లోని వారికి vocal cords నిర్మాత లోపాల వల్ల కూడా కొన్ని శబ్దాల్ని పలుకలేక అదో రకంగా మాట్లాడ్డం మనం fashion అనుకోవడం వెర్రితనం అవుతుంది.

Ex: Australians and Newzealonders spanish and Lation american countries. మీరు మాట్లాడే English లో fluency వుండాలి. అంటే understandability అది ఏ accent అయినా కానివ్వండి, అది అర్థమవ్వాలి. Neutral accent అని విధాలా సబబైనది.

27. written and spoken English లో perfection సాధించాలంటే ఏం చెయ్యాలి?

written English కు wren and martin Grammar book తో పాటు, Crammer execercises పూర్తి చెయ్యాండి.

English news papers చదువుతూ తెలుగులోకి అనువాదం చెయ్యండి.

తెలుగు నుండి English కు కూడా అనువాదం చెయ్యండి. (Translating method) English novels, journals and inspirative books తో పాటు English Bible ను చదవండి.

spoken develop కావాలంటే city లో గాని మరేచోటైనా గాని జరిగే meetings. seminars, workshops లాంటి వాటికి attend అవ్వండి. participate చెయ్యండి. Collect as many as words and try to make sentences of your own.

Written English కు particular structures వుంటాయి. కాని spoken కు particular structures అవసరం లేదని గమనించాలి. spoken లో ఎక్కువగా verb forms and adjectives, nouns పైనే Main fours వుంటుందని గమనించాలి.

28. Get ను ఎన్ని విధాలుగా వాడొచ్చో తెలుపగలరు?

Get అంటే obtain or to receive ఇది General meaning.

I got your invitation card (received)

I got there yesterday (reached)

I got your concept (understood)

I will get you Idiot ( I will see your end)

I am getting back may past experience (remembering)

ఈ విధంగా get ను వివిధ సందర్భాల్లో వాడుకోవచ్చు.





నెల్లూరి సత్యనారాయణ

# ఎడ్యుకేషనల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్

**ఎ.శ్రీనివాస్‌రావు, రాజమండ్రి**

**ప్ర: బయో టెక్నాలజీ చదవాలంటే ఎంట్రన్స్‌లు ఏమైనా రాయాలా?**

జ: ఇంజనీరింగ్ చేయాలంటే బిటెక్, బిఇ, బయోటెక్నాలజీ అయితే ఎంసెట్ రాయాలి. దీంతో ర్యాంకు ఆధారంగా సీటు లభిస్తుంది. ర్యాంకు ని బట్టే మీరు కళాశాలను ఎంపిక చేసుకోవాలి. డిగ్రీ బయోటెక్నాలజీ చదవాలంటే ఇంటర్మీడియేట్ మార్కుల ప్రాతిపదికన అడ్మిషన్ లభిస్తుంది. అయితే ఇవి ఎక్కువగా సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సు కింద పెద్ద పట్టణాలలోని డిగ్రీ కళాశాలల్లో ఆఫర్ చేయబడుతున్నది. విశాఖపట్నంలో ప్రయత్నించండి.

**ఎ.కళ్యాణి, రాయదుర్గం.**

**ప్ర: జెఆర్‌యఫ్‌కు వయోపరిమితి ఉందా? ఎన్నిసార్లు రాయవచ్చు?**

జ: జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ ,లెక్చరర్‌షిప్‌కు కలిపి ఒకే ఎగ్జామినేషన్ రాయవచ్చు. జెఆర్‌ఎఫ్‌కు వయోపరిమితి 19-28 ఏళ్ళు. 28 సంవత్సరాలలోపు ఎన్నిసార్లయినా రాయవచ్చు. లెక్చరర్‌షిప్‌కు మాత్రం కనిష్ఠ వయోపరిమితి 19 సంవత్సరాలుండాలి. గరిష్ఠవయోపరిమితి అంటూ లేదు. ప్రతి సంవత్సరం జూన్, డిశెంబర్ నెలల్లో రెండు సార్లు నిర్వహిస్తారు. ఈ పరీక్ష రాయటానికి పిజి సంబంధిత సబ్జక్టుని 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులయి ఉండాలి. ( ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్ధులయితే 50 శాతం) మార్కులుండాలి. పిజి ఫైనలియర్ ఫైనల్ సెమిస్టర్‌లో ఉన్న అభ్య ర్థులు సైతం రాయవచ్చు.

**డి.అరుణ, అనిత, శాంతి, విజయవాడ**

**ప్ర: అమెరికాలో నర్స్‌గా ఉద్యోగం పొందాలంటే ఏయే పరిక్షలు పాసవ్వాలి?**

జ: అమెరికాలో నర్సులుగా పనిచేయటానికి అవకాశాలు చాలాఉన్నాయి. అయితే మన దేశంలో నర్సుగా శిక్షణ పూర్తిచేసిన వారు అమెరికాలో ఉపాధి పొందటానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కమీషన్ ఆన్ గ్రాడ్యుయేట్స్ ఆఫ్ పారిన్ నర్సింగ్‌స్కూల్స్‌లో ఉత్తీర్ణులవ్వాలి. ఈ పరీక్ష ప్రతి సంవత్సరం మార్చి, జూలై, నవంబర్ నెలల్లో నిర్వహిస్తారు. దీనితో పాటు ఇంగ్లీష్ లాంగ్వేజ్ సిస్టమ్‌లో అకాడమిక్ లో 6.5 స్పోకెన్‌లో 7.5 స్కోరు సాధించాలి. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్ బోర్డ్ ఆఫ్ నర్సింగ్ నిర్వహించే నేషనల్ కౌన్సిల్ లైసెన్సూర్ ఎగ్జామినేషనన్‌ను క్లియర్‌చేయాలి. ఇవన్నీ ఉన్నపుడే అమెరికాలో ఏ ఆసుపత్రిలోనయినా రిజిస్టర్డ్ నర్స్‌గా పనిచేసే అవకాశం లభిస్తుంది.



**బి.రవికుమార్, ఖమ్మం**

**ప్ర : ఎఎంఐయి ఎన్ని సంవత్సరాల కోర్సు. ఎన్ని సంవత్సరాలు చదవాల్సి ఉంటుంది?**

జ: సాధారణ, లేదా సాంకేతిక డిగ్రీ కోర్సులలా ఇన్ని సంవత్సరాలలో పూర్తి చేయాలనే నియమం ఏమీలేదు. అంటే నిర్ణీత కాల వ్యవధి అంటూ లేదు. సాధారణంగా సెక్షన్

★ జెఆర్‌యఫ్‌కు వయోపరిమితి ఉందా? ఎన్నిసార్లు రాయవచ్చు?

ఎ పూర్తి చేయడానికి 6 సంవత్సరాలు, సెక్షన్ బి సబ్జక్టులు పూర్తి చేయడానికి 6 సంవత్సరాలు వ్యవధి లభిస్తుంది. ఒకవేళ పై వ్యవధిలో పూర్తి చేయలేకపోయినా తర్వాతయినా పూర్తి చేసుకునే వెసులుబాటు ఉంది.

**పి, నారాయణరావు, రాణి, విజయవాడ**

**ప్ర: జెఎన్‌టియులో ఫైన్ ఆర్ట్స్ కోర్స్ ఫీజు వివరాలు..?**

జ : హైద్రాబాద్‌లోనే ఉన్నారు కనుక జెఎన్‌టియు, కాంపస్‌లో మీకు కావలసిన వివరాలన్నీ లభిస్తాయి.

**ఎన్. కవిత, కల్పన , మెదక్**

**ప్ర: డిగ్రీ ఓపెన్‌లో చేసి ఎంసిఏ చేయవచ్చా? రెగ్యులర్‌గా చేస్తే మంచిదా?**

జ: అవకాశం వెసులుబాటు ఉన్నప్పుడు ఏ కోర్సయినా రెగ్యులర్‌గా చేయడమే మంచిది. అందులోను డిగ్రీ మేథ్స్‌తో చేస్తేనే ఎంసిఏలో అడ్మిషన్ లభిస్తుంది. అయినా టీచర్ ఉద్యో గం ఇష్టం లేనప్పుడు ఆలోచించటమెందుకు? ఇంతవరకు డిఎస్‌సి నోటిఫికేషన్ వెలువడలేదు.

**ఆర్. రాజు, రమణ, కరీంనగర్**

**ప్ర: ఎంబిఏ చేయటానికి ఎంబిఏ అర్హతలు...? డిగ్రీ ఓపెన్ లో చదివినా రెగ్యులర్ ఎంబిఏ చేయవచ్చా?**

జ : ఎంబిఏ చేయాలంటే మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు (బిఓఎల్,బిఎఫ్ఏ) మినహాయించి గుర్తింపుపొందిన యూనివర్శిటీ నుండి ఉత్తీర్ణులయి ఉండాలి. రెగ్యులరయినా/డిస్టెన్స్ ద్వారానయినా పెద్ద యిబ్బందేమి లేదు. పదవ తరగతిలో మేథ్స్ ఒక సబ్జక్టుగా చదివి వుండాలి. ఐసెట్‌కు బాగా ప్రిపేరయి మంచి రాంకు తెచ్చుకుంటే మంచి సంస్థనుండి రెగ్యులర్‌గా చదవవచ్చు.

**విజయలక్ష్మీ, రాధ, కడప**

**ప్ర: నర్స్ ట్రైనింగ్‌తో గ్రూప్ 1, 2 ఎగ్జామ్స్ రాయవచ్చా?**

జ: మీరు చేసిన కోర్సు డిగ్రీకి సమానంగా గుర్తించబడి వుంటే రాయవచ్చు.

**ఆర్.వెంకటేశ్వరావు, సునీత, నెల్లూరు**

**ప్ర: ఎంయిడి డిస్టెన్స్‌లో చేయటానికి ఎక్కడ వీలవుతుంది?**

జ: ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఈ సంవత్సరం నుండి ఎంయిడి పార్ట్‌టైమ్‌లో నడిపేందుకు అనుమతి కోరింది. త్వరలో